


# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం









సంపుటి : 4 | సంచిక : 1 | సెప్టెంబర్ 6 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-






**మన దునియా,ములుగు జిల్లా తాడ్వాయి:సెప్టెంబర్ 05**

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపురం గ్రామాన్ని జ్వరాలు వణికిస్తున్నాయి. ముఖ్యంగా క్రాస్‌రోడ్ ప్రాంతంలో డెంగ్యూ,మలేరియా అనుమానిత జ్వరాలతో పలువురు బాధపడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.దోమల బెడద తీవ్రంగా పెరగడంతో చిన్నారులు, పెద్దలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికంగా సరైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో కొందరు మెరుగైన వైద్యం కోసం వరంగల్, హనుమకొండలోని ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నట్లు సమాచారం.

క్రాస్‌రోడ్‌లో జ్వరాల కలకలం..!

క్రాస్‌రోడ్ పరిధిలోని పలు ఇళ్లలో జ్వరాలు రావడంతో స్థానికంగా ఆందోళన నెలకొంది.దోమకాటుతో చర్మంపై దద్దుర్లు,జ్వరంతో బాధపడుతున్న చిన్నారులు,పెద్దలు ఉన్నారని స్థానికులు చెబుతున్నారు. దాదాపు పది ఇళ్లలో జ్వరాల సమస్య కనిపిస్తోందని,కొందరి పరిస్థితి ఎక్కువ కాలం జ్వరం తగ్గకపోవడంతో పట్టణ ప్రాంతాల్లోని ఆసుపత్రులకు తీసుకెళ్తున్నామని (మిగతా 2వ పేజీలో..)

## లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

### రేవంత్ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అన్న కేటీఆర్

### 420 మోసాలకు గాను రేవంత్ 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్

### మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని ఆరోపణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడానికి రేవంత్ రెడ్డికి ఏ అర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి (మిగతా 8వ పేజీలో..)



## తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల హీట్:

### తెరపైకి అనూహ్య అభ్యర్థులు!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 05**

రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నగారా మోగకముందే అధికార కాంగ్రెస్ పార్టీలో రాజకీయం వేడెక్కింది. నోటిఫికేషన్ వెలువడటానికి నాలుగు నెలల ముందే హస్తం శిబిరంలో లాబీయింగ్ ప్రక్రియ ఊపందుకుంది.రెండు





(మిగతా 2వ పేజీలో..)

## ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారు రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి.. హరీష్ రావు..

**మన దునియా,సిద్దిపేట జిల్లా:సెప్టెంబర్ 05**

సిద్దిపేట జిల్లా ఆరు గ్యారంటీ లని చెప్పి ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తా నుండి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు.బిసిద్దిపేటలో నిర్వహించిన నిరుద్యోగ యువత నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.మీ కోసం గట్టిగా అడుగుతా, గల్లా పట్టుకుని అడుగుతా అని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తారా? ఇయ్యరా వాళ్ల (మిగతా 2వ పేజీలో..)



## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి: పొన్నం ప్రభాకర్ డిమాండ్

### వెయ్యి రోజులుగా సభకు రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపణ

### కేసీఆర్ వైఖరికి నిరసనగా 6న ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ మహా ధర్నా

### ధర్నాలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను వివరిస్తామన్న మంత్రులు

### సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. (మిగతా 8వ పేజీలో..)



మన దునియా
RNI Number
మన అక్షరం – మన ప్రపంచం

# తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల హీట్:

(మొదటి పేజీ తరువాయి)

గ్రాడ్యుయేట్, నాలుగు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీపై పార్టీ నాయకులు తీవ్ర కసరత్తు చేస్తున్నారు.

పట్టభద్రుల స్థానాలపై ఉత్కంఠ..

ఎమ్మెల్సీలుగా సురభి వాణీదేవి , చింతపండు నవీన్ పదవీ కాలం ముగియనుంది. మహబూబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి సామా రామ్మోహన్ రెడ్డి, గాలి హర్షవర్ధన్, బి. వేణుగోపాల్, గౌరీశంకర్ నలుగురు నేతలు తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్నారు. ఇక ఖమ్మం-వరంగల్-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రేసులో నిలిచేందుకు గుత్తా అమిత్ రెడ్డి, పున్న కైలాశ్ నేత, చనగాని దయాకర్, లోక్ యాదవ్ ఉత్సాహం చూపుతున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో టికెట్ దక్కించుకోవడానికి ఆశావహులు ఇప్పటినుంచే తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు.

గవర్నర్ కోటా రేసులో ముమ్మర పోటీ..

వచ్చే నవంబర్, డిసెంబర్ నెలల్లో నాలుగు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ కానున్నాయి. ఈ నామినేటెడ్ స్థానాల కోసం పార్టీలో పోటీ తారాస్థాయికి చేరింది. ఈ కోటాలో అయోధ్య రెడ్డి , సత్తు మల్లేశ్ పేర్లు ప్రధానంగా పరిశీలనలో ఉన్నాయి. ఈ తరుణంలో రేవంత్‌కు దగ్గరైన బస్వరాజు సారయ్య పేరు అనూహ్యంగా తెరపైకి రావడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ వడబోతలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందనేది వేచి చూడాల్సిందే మరి.

# హెల్త్ క్యాంపులు ఎక్కడ..? ఇంటింటి వైద్యం ఏదీ..?

(మొదటి పేజీ తరువాయి)

బాధిత కుటుంబాలు పేర్కొంటున్నాయి. జ్వరాల తీవ్రత పెరుగుతున్నప్పటికీ గ్రామంలో వైద్యపరమైన ముందస్తు చర్యలు కనిపించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

**ఆసుపత్రిలో డాక్టర్ లేరు.. వైద్యం లేదు..!**

కాటాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.సిబ్బంది ఉన్నప్పటికీ పూర్తిస్థాయి వైద్య సేవలు అందడం లేదని స్థానికులు అంటున్నారు. జ్వరాలు విజృంభిస్తున్న సమయంలో గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు పరీక్షలు చేయాల్సి ఉండగా,అలాంటి చర్యలు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**హెల్త్ క్యాంపులు ఎక్కడ..?**

డెంగ్యూ,మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అనుమానిత కేసులను గుర్తించి పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.అయితే కాటాపురంలో ఇప్పటివరకు ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి జ్వరపీడితులను గుర్తించి పరీక్షలు నిర్వహించడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే చర్యలు చేపట్టడంలో అధికారులు వేగం పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

**డీఎంహెచ్‌వో గారు పట్టించుకోరా..?**

కాటాపురంలో జ్వరాల పరిస్థితిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.పరిస్థితిని పరిశీలించేందుకు ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించి,అవసరమైన వైద్య బృందాలను పంపించాలని డిమాండ్ చేస్తున్నారు.కనీసం డిప్యూటీ డీఎంహెచ్‌వో స్థాయి అధికారులు కూడా గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు.

**దోమల బెడదపై చర్యలేవీ..?**

గ్రామంలో దోమల ప్రభావం పెరుగుతున్నప్పటికీ దోమల నివారణకు అవసరమైన పారిశుద్ధ్య చర్యలు,ఫాగింగ్,నిల్వ నీటి ప్రాంతాల గుర్తింపు వంటి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.జ్వరాలు మరింత విస్తరించకుండా తక్షణమే వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తం కావాలని అంటున్నారు.

**ఇప్పటికైనా స్పందించాలి...!**

కాటాపురంలో జ్వరాలపై అధికారులు వెంటనే ప్రత్యేక వైద్య బృందాలను పంపించి,ఇంటింటి సర్వే నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.అనుమానిత డెంగ్యూ, మలేరియా కేసులకు పరీక్షలు నిర్వహించి,అవసరమైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో జ్వరాలు మరింత విస్తరించకముందే వైద్య ఆరోగ్యశాఖ స్పందించి సమగ్ర నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారు రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి.. హరీష్ రావు..

(మొదటి పేజీ తరువాయి)

సంగతి ఏందో అసెంబ్లీ లో గట్టిగా తేలుస్తానని హెచ్చరించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం 97 జీవో రద్దు చేయాలని అసెంబ్లీలో పోరాడుతామని చెప్పారు. జాబ్ క్యాలెండర్ కాస్తా 'జాబ్‌లెస్ క్యాలెండర్' అయిపోయిందని, 2లక్షల ఉద్యోగాల సంగతి ఏందో అసెంబ్లీ లో నిలదిస్తానని అన్నారు. రైతు బీమా, ఫీజు రీయింబర్స్‌మెంట్, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్ పథకాలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. కెసిఆర్ తెచ్చిన అన్ని స్కీమ్ లు బంద్ చేశారని ఆరోపించారు. సిద్దిపేట పిల్లల కోసం అన్ని విద్యాలయాలు అందుబాటులో తెచ్చానని, 200కోట్ల తో మంజూరు చేపించిన వెటర్నరీ కళాశాలను ఈ దొంగ రేవంత్ రెడ్డి కొడంగల్ కి ఎత్తుక పోయాడని మండిపడ్డారు.సిద్దిపేట ప్రజల కోసం శిల్పారామం, రంగనాయక సాగర్ టూరిజం అభివృద్ధి చేస్తుంటే వాటిని కాకుండా ఆపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న కాంగ్రెసోళ్లకు సిగ్గు ఉండాలని, హరీష్ రావు తెచ్చిన కాలేజ్, అభివృద్ధి పనులు ఎందుకు ఆపారో రేవంత్ రెడ్డిని అడిగే దమ్ము లేదని విమర్శించారు. విద్యార్థుల మీద కేసులు పెడతామని పోలీసులు బెదిరిస్తున్నారని, విద్యార్థుల మీద కేసులు పెట్టాలి అన్నా, కొట్టాలి అన్నా ముందు హరీష్ రావును దాటి రావాలని స్పష్టం చేశారు. హరీష్ రావు మీద కేసులు పెట్టుకోండి, ఒక్క విద్యార్థి మీద కేసు పెడితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి గారు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడం వల్ల పిల్లల చదువులు మధ్యలో ఆగిపోతా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు కేసీఆర్ గారు ఉన్నప్పుడు కరోనా వచ్చినా, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా, ప్రతి సంవత్సరం రెండు వేల కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చిన మూడు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడం వల్ల పిల్లల చదువులు మధ్యలో ఆగిపోతా ఉన్నాయని అన్నారు. మొన్న గజ్వేల్‌లోని శ్రీ కృప ఫార్మసీ కాలేజీలో చదువుకునే పిల్లలు నా దగ్గరకు వచ్చారని, "అన్నా, మా బీ ఫార్మసీ అయిపోయింది. కానీ కాలేజీ వాళ్లు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. మాకు ఎం ఫార్మసీలో సీటు వచ్చింది. సర్టిఫికెట్లు ఇస్తే మేము పోయి ఎం ఫార్మసీలో జాయిన్ అవుతాం. నాలుగో తారీఖే లాస్ట్ డేట్" అని చెప్పారని వివరించారు. తాను కాలేజీ వాళ్లకు ఫోన్ చేస్తే, కాలేజీ వాళ్లు మూడేళ్ల నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదని, మేము ఎలా సర్టిఫికెట్లు ఇస్తాం? మేము లెక్చరర్లకు జీతాలు ఇవ్వలేకపోతున్నాం, మేము సర్టిఫికెట్లు ఇవ్వలేము అని అంటున్నారని తెలిపారు. పిల్లలేమో కళ్లల్లో నీళ్లు పెట్టుకుంటూ, రెండు రోజులే టైమ్ ఉంది అన్నా, మేము ఎం ఫార్మసీలో జాయిన్ కాకపోతే మా విద్యా సంవత్సరం నష్టపోతాం అని బాధపడుతున్నారన్నారు. అంటే రేవంత్ రెడ్డి గారు ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల జీవితాలతో ఆడుకుంటా ఉన్నారని, ఇవాళ ఎందుకు మీరు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ బకాయిలు పెట్టిన రెండు వేల కోట్లను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించిందని, బీఆర్ఎస్ తొమ్మిది ఏళ్లలో ఇరవై వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఇచ్చి పిల్లలను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, ఫార్మసీ, లా తదితర కోర్సుల్లో చదివించిందని చెప్పారు. కానీ ఈ రేవంత్ రెడ్డి మాటలే ఎక్కువ, చర్యలు తక్కువ అని, ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలే కావడం లేదని విమర్శించారు.

జీవో 97తో పాలిటెక్నిక్ విద్య ప్రైవేటీకరణ కుట్ర

మా పాలిటెక్నిక్ పిల్లలు వచ్చారని, ఇవాళ ఈ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటుపరం చేస్తున్నాడని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. పిల్లల దగ్గర ఫీజు ఐదు వేలో, పదిహేను వేలో కడితే మూడేళ్ల పాలిటెక్నిక్ అయిపోతుందని, దీన్ని తీసుకుపోయి స్కిల్ యూనివర్సిటీలో కలుపుతా ఉన్నారని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ అంటే అక్కడ బ్లూ కాలర్ జాబ్ చేయాలని, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, మెకానిక్, ప్లంబర్ జాబ్ చేయమంటున్నారని అన్నారు. మేం పాలిటెక్నిక్ చదువుకుంటాం, మేము ఇంజనీర్లమవుతాం, సివిల్ ఇంజనీర్లం అవుతాం, మెకానికల్ ఇంజనీర్లం అవుతాం, ఎలక్ట్రికల్ సబ్ ఇంజనీర్లం అవుతాం అంటే లేదు లేదు, మీరు ఫిట్టర్ కావాలి, మీరు ఎలక్ట్రీషియన్ పని చేయండి, బ్లూ కాలర్ ఉద్యోగాలు చేయండి అని చెప్పి స్కిల్ యూనివర్సిటీలో కలుపుతూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ పాలిటెక్నిక్‌ను స్కిల్ యూనివర్సిటీలో కలపడం అంటే విద్యను ప్రైవేటుపరం చేయడమేనని, అందరూ గవర్నమెంట్ పాలిటెక్నిక్‌లో చదువుతుంటే, స్కిల్ యూనివర్సిటీ అనేది ప్రైవేట్ యూనివర్సిటీ పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్ షిప్) మోడల్‌లో పెట్టారని పేర్కొన్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఆరు నెలల చదువుకు యాభై వేల ఫీజు ఉందని, వన్ ఇయర్ కోర్సుకు ఎనభై వేల ఫీజు పెట్టారని చెప్పారు. మరి పాలిటెక్నిక్‌లో ఐదు వేలకే చదువుకుంటున్నారని, ఎస్‌బీటీఈటీ కింద సక్కగా చదువుకుంటుంటే ఈ పాలిటెక్నిక్‌లను స్కిల్ యూనివర్సిటీలో కలపాలనే జీవో 97ను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. పాలిటెక్నిక్ పిల్లలతో చెలగాటం ఆడవద్దని, కమిటీల పేరుతో కాలయాపన చేయొద్దని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. అట్లనే ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుకునే పిల్లలకు వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు.

మూతపడిన ప్రైవేట్ కాలేజీలు – జాబ్‌లెస్ క్యాలెండర్

తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 300 ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయని, సిద్దిపేటలో కూడా 5 ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయని హరీష్ రావు తెలిపారు. అంటే పిల్లలు ప్రైవేట్ కాలేజీల్లో చదువుకోవద్దా? పిల్లలకు మంచి విద్య రావద్దా? ఎందుకు రేవంత్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదని అడిగారు. మొదటి సంవత్సరమే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానన్నారని, ఇచ్చారా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అని అసెంబ్లీలో పెడితే అందులో జాబులు లేవు, జాబుల సంఖ్యే లేదని, మళ్లీ ఇస్తానన్నా మూడేళ్లుగా పత్తా లేదన్నారు. జాబ్ క్యాలెండర్ కాస్తా 'జాబ్‌లెస్ క్యాలెండర్' అయిపోయిందన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని కేవలం 16 వేలు మాత్రమే ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఆనాడు కేసీఆర్ గారి నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక లక్షా అరవై రెండు వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. మూడేళ్లలో రేవంత్ రెడ్డి ఇచ్చింది ఎంతని, నీ గవర్నమెంట్ వచ్చినాక నువ్వు నోటిఫికేషన్ ఇచ్చి, నువ్వు ఇచ్చిన ఉద్యోగాలు ఎన్ని అంటే 16 వేలు అని అసెంబ్లీలో సమాధానం చెప్పావన్నారు. ఇంకా సిగ్గు లేకుండా ఈ కాంగ్రెస్ వాళ్లు ఇవాళ ర్యాలీ చేస్తున్నారని, కేసీఆర్ రాజీనామా చేయాలనడం హాస్యాస్పదమన్నారు. ఇప్పుడు ప్రభుత్వం గ్యారంటీలు అమలు చేయకపోతే నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇవాళ ప్రశ్నిస్తున్నామని, ఏవి ఈ రెండు లక్షల ఉద్యోగాలు? ఏది ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్? అని నిలదీశారు. పాలిటెక్నిక్ కోసం ఇచ్చిన జీవో 97ను రద్దు చేయాలని బీఆర్ఎస్ పోరాడుతుంటే, "ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే" అన్నట్టు ఇవాళ ఉల్టా బీఆర్ఎస్ మీద, కేసీఆర్ గారి మీద మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ సుదీర్ఘ పోరాటం

విద్యార్థినీ విద్యార్థుల కోసం తప్పకుండా పోరాటం చేస్తామని హరీష్ రావు హామీ ఇచ్చారు. ఏడో తేదీ నుంచి అసెంబ్లీ స్టార్ట్ అవుతుందని, జీవో 97 రద్దు చేయాలని, పాలిటెక్నిక్‌లను యథావిధిగా కొనసాగించాలని అసెంబ్లీలో మాట్లాడతానని స్పష్టం చేశారు.అని చెప్పారు. గట్టిగా, గల్లా పట్టుకుని అడుగుతానని అన్నారు. ఇవాళ గవర్నమెంట్ స్కూళ్లకు పోతే ఈ విద్యా సంవత్సరం మూడు నెలలైనా ఇప్పటివరకు పిల్లలకు స్కూల్ బట్టలు కూడా ఇవ్వలేదని చేతగాని తనాన్ని ఎండగట్టారు. విద్యాశాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాప్ అని, చదువురానోడు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి అయితే ఇట్లనే ఉంటుందన్నారు. "నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు" అన్నట్టు రేవంత్ రెడ్డి వైఖరి ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులు గల్లీలో కాకుండా రేవంత్ రెడ్డి ఇంటి ముంగట ర్యాలీలు తీసి రెండు లక్షల ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అడగాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రజల గొంతుకై విద్యార్థుల పక్షాన పోరాడుతుందని, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం అండగా ఉంటామని చెప్పారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి విద్యార్థుల మీద కేసులు పెట్టవద్దని, పెట్టాలంటే తన మీద కేసులు పెట్టుకోవాలని హరీష్ రావు స్పష్టం చేశారు.



# జలాశయాల్లో తగినంత నీళ్లు లేవు, పొదుపుగా వాడుకోండి..!! తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సూచన..

మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 05

తెలుగురాష్ట్రాలకు కేఆర్ఎంబీ కీలక సూచనలు చేసింది. విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని ప్రాజెక్టుల నుంచి దిగువకు విడుదల చేయొద్దని పేర్కొంది. పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలంది. రెండు రాష్ట్రాల(ఏపీ, తెలంగాణ) నీటి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, ఉమ్మడి జలాశయాల్లో నీరు తక్కువగా ఉన్నందువల్ల పొదుపుగా వాడుకోవాలని సూచన చేసింది. కష్టకాలంలో తాగునీటికే ప్రాధాన్యం ఇవ్వాలని విభజన చట్టం నిర్దేశిస్తోందని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది. కృష్ణా జలాల అంశంపై ప్రతిష్టంభన వీడలేదు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పూర్తి స్థాయి బోర్డు సమావేశంలో తేల్చాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలు, శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లోని నీటి నిల్వలపై చర్చించేందుకు హైదరాబాద్ జలసౌధలో జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు.

**కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసిన ఏపీ..**

శ్రీశైలం నుంచి తెలంగాణ విద్యుదుత్పత్తిపై కృష్ణా బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ఫిర్యాదు చేసింది. విద్యుదుత్పత్తికి వాడటం వల్ల నిల్వలు వేగంగా తగ్గుతున్నాయని ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై కేఆర్ఎంబీ స్పందించి తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శికి కృష్ణా బోర్డు లేఖ రాసింది. విభజన చట్టంలోని నిబంధనలు ప్రస్తావించింది. విద్యుత్ అవసరాలతో పోలిస్తే సాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. సాగునీటి అవసరాల కంటే తాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపింది. విభజన చట్టం నిబంధనలను గౌరవించి, అమలుచేయాలంది. ముఖ్యంగా తాగునీటి అవసరాలు కాపాడాలని తెలంగాణను కోరింది. తాగునీటి అవసరాలు రక్షించాలని ఇప్పటికే పలుసార్లు చెప్పామని లేఖలో పేర్కొంది.

**మరోసారి భిన్నాభిప్రాయాలు..**

కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ కాంబోజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ నరసింహమూర్తితో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన ఇంజినీర్లు హాజరయ్యారు. ప్రస్తుత నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, శ్రీశైలం--నాగార్జునసాగర్ జలాశయాల పరిస్థితి, నీటి విడుదలపై సమావేశంలో చర్చ జరిగింది. కృష్ణా జలాల పంపిణీపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య మరోసారి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**వాడి.. వేడిగా చర్చ..**




రెండు రాష్ట్రాలు తమ వాదనలు బలంగా వినిపించడంతో సమావేశాలు వాడివేడిగా సాగింది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సహా ఇతర మార్గాల ద్వారా ఎక్కువ నీటిని తరలించుకుంటున్నారని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. శ్రీశైలం వద్ద తెలంగాణ జలవిద్యుత్ ఉత్పత్తి చేసి దిగువకు నీటిని వాడుకుంటున్నారని ఏపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. నీటి వాటా విషయంలో ఇరు రాష్ట్రాలు తమ తమ వాదనలకే కట్టుబడటంతో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ఈ అంశాలను సెప్టెంబర్ నాలుగో వారంలో నిర్వహించే బోర్డు పూర్తి స్థాయి సమావేశంలో విస్తృతంగా చర్చించి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు.

**పాత నిష్పత్తి సరికాదని వాదన..**

ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి అవసరాల కోసం కృష్ణా జలాలను 50:50 నిష్పత్తిలో పంచాలని తెలంగాణ కోరింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో పాత 66:34 నిష్పత్తిని అమలు చేయడం సరికాదని తెలంగాణ వాదించింది. రాష్ట్ర అవసరాల దృష్ట్యా తెలంగాణకు మొత్తం 200 టీఎంసీల నీరు అవసరమని, అందుకు అనుగుణంగా నీటి కేటాయింపులు చేయాలని కోరినట్లు రమేశ్ బాబు తెలిపారు.

**ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు..**

త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం రాలేదని ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి తెలిపారు. 66:34 నిష్పత్తి ప్రకారం తెలంగాణ, ఏపీకి నీటి విడుదలకు ఉత్తర్వులు ఇవ్వాలని తాము కోరినట్లు చెప్పారు. వచ్చే ఆగస్టు వరకు తమ రాష్ట్ర తాగునీటి అవసరాల కోసం 104 టీఎంసీల నీరు అవసరమని కోరినట్లు వెల్లడించారు.

# ఒక మంచి ఉపాధ్యాయుడు వందలాది జీవితాలను వెలిగించే దీపం

**ఉపాధ్యాయులు ఒక తరాన్ని తీర్చిదిద్దే శిల్పులు: మంత్రి సీతక్క**

మన దునియా,హైదరాబాద్,సెప్టెంబర్ 05

ఒక మంచి ఉపాధ్యాయుడు వందలాది జీవితాలను వెలిగించే దీపం అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదని.. ఒక తరాన్ని తీర్చిదిద్దే శిల్పి అని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ మంత్రి సీతక్క హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తల్లిదండ్రులు బిడ్డకు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు ఆ బిడ్డ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తారని మంత్రి అన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు అందించే జ్ఞానం, చూపించే మార్గం, ఇచ్చే ప్రోత్సాహం విద్యార్థి జీవితంపై చెరగని ముద్ర వేస్తాయని తెలిపారు.సమాజంలో డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల్లో నిపుణులుగా ఎదిగిన ప్రతి ఒక్కరి వెనుక ఒక ఉపాధ్యాయుడి కృషి ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఒక ఉపాధ్యాయుడు విద్యార్థికి చెప్పే చిన్న మాట కూడా అతని జీవితాన్ని మార్చే శక్తిని కలిగి ఉంటుందని పేర్కొన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకు ఇస్తున్న గౌరవానికి ప్రతీక అని మంత్రి అన్నారు. విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని.. పేదరికం, వెనుకబాటుతనం, సామాజిక అసమానతలను అధిగమించడానికి విద్యే అత్యంత శక్తివంతమైన సాధనమని తెలిపారు.ముఖ్యంగా గ్రామీణ, ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని మంత్రి సీతక్క ప్రశంసించారు. వారు పిల్లలకు పాఠ్యాంశాల బోధనతో పాటు ఆత్మవిశ్వాసం, ఆశయం, క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యతను నేర్పిస్తున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయితేనే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు సమాన అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వ విద్యకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని.. డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విద్యార్థులకు పెంచడంతోపాటు ముఖ్యమంత్రి గారు ముందు చూపుతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి బిడ్డలో ఉన్న ప్రత్యేక ప్రతిభను గుర్తించి.. వారి పరిస్థితులు ఎలా ఉన్నా ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

# "మారుమూల తండాలో విద్యా వెలుగులు.. అఖిలకు అరుదైన గౌరవం"

**బెస్ట్ ఐ సి టి ఇన్‌స్ట్రక్టర్--2026 అవార్డు అందుకున్న బాదావత్ అఖిల**

ఖానాపూర్ ఆర్సి మన దునియా: సెప్టెంబర్ 05:

జన్నారం: మారుమూల గిరిజన ప్రాంతంలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ గిరిజన విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందిస్తున్న బాదావత్ అఖిలకు అరుదైన గౌరవం దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉట్నూర్ ఐటీడీఏ పీఓ సమక్షంలో నిర్వహించిన వేడుకల్లో మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ హాస్టల్ తండాలోని ఏ హెచ్ ఎస్ (జి) పాఠశాలలో ఐ సి టి ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్న బాదావత్ అఖిలకు "బెస్ట్ ఐ సి టి ఇన్‌స్ట్రక్టర్ అవార్డు--2026" ప్రదానం చేశారు. మారుమూల అటవీ ప్రాంతంలోని తండా హాస్టల్‌లో పరిమిత వసతుల మధ్య విద్యార్థులకు కంప్యూటర్ విద్యను బోధిస్తూ, వారిలో ఆత్మవిశ్వాసం, అభ్యసన ఆసక్తి, క్రమశిక్షణ, విలువలు, నైతికత పెంపొందించేందుకు అఖిల చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్ నిర్మాణమే లక్ష్యంగా ఎలాంటి ప్రతికూల పరిస్థితులను లెక్కచేయకుండా అంకితభావంతో పనిచేస్తున్న అఖిల సేవలను గుర్తించి ఈ అవార్డు అందించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అఖిల సేవలు స్ఫూర్తిదాయకమని, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆమె చేస్తున్న నిరంతర కృషికి ఈ అవార్డు తగిన గుర్తింపు అని పలువురు అభినందనలు తెలిపారు.



# బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం : ఎంపీ ఈటెల

మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 05



తెలంగాణ త్వరలో కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు బీజేపీ నేత ఈటెల రాజేందర్. దేశ భద్రత, జాతీయత కోసం ప్రజలు ప్రధాని మోడీకి మద్దతుగా నిలుస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. పార్టీ కార్యకర్తలు కమిట్‌మెంట్‌తో పనిచేసి, ప్రజల విశ్వాసాన్ని పొందడం ద్వారా తెలంగాణలో బీజేపీ అధికారాన్ని సాధిస్తుందన్నారు.

# ఏపీలో స్థానిక ఎలక్షన్ సమరానికి ముందడుగు.. మూడు దశల్లో మున్సిపల్ వార్డుల డీలిమిటేషన్

మన దునియా,ఆంధ్రప్రదేశ్: సెప్టెంబర్ 05

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల దిశగా మరో కీలక ప్రక్రియ ముందుకు సాగుతోంది. ఈ ఎన్నికల నేపథ్యంలో వార్డుల పునర్విభజనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. పట్టణ స్థానిక సంస్థల్లో వార్డుల హద్దులను పునర్వ్యవస్థీకరించే ప్రక్రియను పూర్తి చేసేందుకు మున్సిపల్ శాఖ టైమ్‌లైన్ రూపొందించింది. మొత్తం 39 పట్టణ స్థానిక సంస్థల్లో దశలవారీగా డీలిమిటేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించింది. మొదటి దశలో 26 పట్టణ స్థానిక సంస్థల్లో డీలిమిటేషన్ ప్రక్రియకు సెప్టెంబర్ 3ను గడువుగా నిర్ణయించారు. పార్వతీపురం, సాలూరు, నర్సీపట్నం, విజయవాడ, రామచంద్రాపురం, జగ్గయ్యపేట, మాచర్ల, వినుకొండ, సత్తెనపల్లి, మార్కాపురం, చీరాల, చిత్తూరు, అనంతపురం, కర్నూలు తదితర పట్టణాలు ఇందులో ఉన్నాయి.తొలి విడతలో తిరుపతి సహా మరిన్ని పట్టణాలు కూడా ఉన్నాయి. వాటిలో ప్రొద్దుటూరు, రాయచోటి, రాయదుర్గం, పుట్టపర్తి, బద్వేల్, నగరి, పుత్తూరు, కదిరి, ఎర్రగుంట్ల, జమ్మలమడుగు, పలమనేరు, తిరుపతి వంటి పట్టణాల్లోనూ సెప్టెంబర్ 3 నాటికి వార్డుల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేసేలా షెడ్యూల్‌లో పేర్కొన్నారు.రెండో దశలో సెప్టెంబర్ 8 కీలకంగా మారింది. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఏలూరు, మచిలీపట్నం, పెడన, పిఠాపురం, ఒంగోలు, గుంటూరు, కడప, ధర్మవరం, తాడిపత్రి, నంద్యాలల్లో ఆ తేదీ నాటికి డీలిమిటేషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఇక మూడో దశలో చిలకలూరిపేట, నెల్లూరు పట్టణ స్థానిక సంస్థల్లో సెప్టెంబర్ 15 నాటికి వార్డుల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించారు. దీంతో 39 పట్టణ స్థానిక సంస్థల్లో డీలిమిటేషన్ ప్రక్రియను దశలవారీగా పూర్తి చేసేలా మున్సిపల్ శాఖ కార్యాచరణ రూపొందించింది

సెప్టెంబర్ 3, 8, 15.. మూడు కీలక తేదీలు

మొత్తంగా 39 పట్టణ స్థానిక సంస్థల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియను మూడు దశల్లో పూర్తి చేయాలని షెడ్యూల్ ఖరారైంది. తొలి దశకు సెప్టెంబర్ 3, రెండో దశకు సెప్టెంబర్ 8, చివరి దశకు సెప్టెంబర్ 15ను గడువుగా నిర్ణయించారు. డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తవుతున్న కొద్దీ స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లలో తదుపరి ప్రక్రియలకు మార్గం సుగమం కానుంది.

# మర్కల్ మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా. మన దునియా ప్రతినిధి

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని  మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి జ్యోతిప్రజ్వలన చేసి, కార్యక్రమం ను ఆరంభించారు. తధనంతరం  ఉపాధ్యాయ దినోత్సవ గొప్పదనాన్ని, సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ఉపాధ్యాయ వృత్తి కి అందించిన సేవలను గురించి వివరించారు. తర్వాత విద్యార్థులు ఉపన్యాసాలు, ఆటపాటలతో అలరించారు. మరియు  గురువులందరిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కే . వనజ, సభ్యులు ప్రియాంక అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ప్రజల ఆస్తులు కొల్లగొట్టటానికే 22ఏ : కిషన్ రెడ్డి

**మన దునియా,హైదరాబాద్: సెప్టెంబర్ 05**



తెలంగాణ ప్రజల ఆస్తులు దోచుకోవడం కోసమే పేదలు, రైతుల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపించారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. దీంతో బ్యాంకుల్లో రుణాలు తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ భూములు నిషేధిత జాబితాలో ఉన్న విషయం కూడా చాలామందికి తెలియదని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ధరణి పేరుతో మోసం చేసిందని, పట్టాలు, అనుమతులు ఉన్న భూములను కూడా 22ఏలో చేర్చారని విమర్శించారు.

## తెలంగాణలో పెరుగనున్న ఆటో చార్జీలు

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 05**



తెలంగాణ రాష్ట్రంలో ఆటోఛార్జీలను పెంచాలని అధికారుల కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ప్రతిపాదిత రేట్ల ప్రకారం మొదటి 1.6 కిలోమీటర్లకు కనీస ఛార్జీ రూ.30గానూ, ఆ తర్వాత ప్రతి కిలో మీటర్‌కు రూ.14 గానూ నిర్ణయించిం ది. అలాగే నిమిషాని కి 75 పైసల వెయి టింగ్ ఛార్జీ, రాత్రివేళ ప్రయాణానికి సాధారణ ఛార్జీపై 50 శాతం అదనపు ఛార్జీ సర్? ఛార్జ్ ని విధించా లని కమిటీ సూచించింది. ఈ సిఫార్సులతో కూడిన నివేదికను రవాణా శాఖ కమిషనర్ డాక్టర్ కె.ఇలంబర్తి ఇటీవల ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన తర్వాత ఛార్జీల పెంపునకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నాయి.తెలంగాణ రాష్ట్ర ఆటో, యాప్ ఆధా రిత యూనియన్ల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ 14 డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 7 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఆగస్టు 23న జరిగిన సమావేశంలో 15 రోజుల్లోగా ప్రతిపా దనలు సమర్పిస్తా మని అధికారులు హామీ ఇవ్వడంతో వారు సమ్మె పిలుపు ను ఉపసంహరిం చుకున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ ట్రాన్స్?పోర్ట్ కమిషనర్ సురేష్ రెడ్డి, ఎంవీఐ శ్రీనివాస్, ఏఎం?వీఐలతో కూడిన బృందం తమ నివే దికను సమర్పించే ముందు కేరళ, ఢిల్లీ, కర్ణాటక బెంగళూరు, మహారాష్ట్ర ముంబ యి ల్లోని ఆటో ఛార్జీల విధానాలను అధ్యయనం చేసింది.

12 ఏళ్లుగా ఛార్జీలు పెంచలేదు

ఇంధన ధరలు, బీమా, ఇతర నిర్వహణ ఖర్చుల వంటి వ్యయాల ఆధారంగానే ఛార్జీల పెంపు సిఫార్సు చేసినట్లు నివేదికలో కమిటీ పేర్కొంది. వాహన ధర రూ.2. 55 లక్షలు, బ్యాంక్ రుణ సదుపాయం 70 శాతం, డ్రైవర్ నెలవారీ జీతం రూ.25 వేలు సగటు న రోజువారీ ప్రయాణ దూరం 163.8 కి.మీ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. ఆదాయాన్ని ఆర్జించే ప్రతి కిలోమీటర్‌కు నిర్వహణ వ్యయం రూ.13.53గా ఉంది. దీనివల్ల కిలోమీటర్ కు రూ.14 ఛార్జీని సిఫార్సు చేశారు. గత 12 ఏళ్లుగా ఆటో ఛార్జీలలో ఎలాంటి మార్పు లేదని, ఇప్పుడు వాటిని పెంచాల్సిన అవసరం ఉందని అధికారుల కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొంది.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ రాజు

**పెంటకలన్ గ్రామంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం**



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**



నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం గ్రామీణ ప్రతినిధి సెప్టెంబర్ ఐదు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోధన్ మండలం పెంటకలన్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాజు పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.భోజనం నాణ్యత, పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సర్పంచ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ఎంతో ముఖ్యమని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని, వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఒక మంచి ఉపాధ్యాయుడు... వందలాది జీవితాలకు వెలుగు!







**ఉపాధ్యాయులు ఒక తరాన్ని తీర్చిదిద్దే శిల్పులు**

**వారి సేవకు సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుంది**

**ములుగు జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కొర్ర సుమలత**

**మన దునియా,ములుగు జిల్లా:సెప్టెంబర్ 05**

విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయులు సమాజానికి నిజమైన మార్గదర్శకులని ములుగు జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కొర్ర సుమలత అన్నారు.ఒక మంచి ఉపాధ్యాయుడు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా... విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత వంటి లక్షణాలను పెంపొందిస్తారని తెలిపారు. ఉపాధ్యాయుడు చూపించే చిన్న మార్గదర్శనం కూడా ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చగలదని పేర్కొన్నారు.

**తరాన్ని తీర్చిదిద్దే శిల్పులు**

తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే, ఉపాధ్యాయులు వారికి జ్ఞానం, విజ్ఞానం, జీవిత లక్ష్యాన్ని అందిస్తారని సుమలత అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు.

**విద్యే సమాజ అభివృద్ధికి పునాది**

దేశ ప్రగతికి నాణ్యమైన విద్య ఎంతో అవసరమని, ఆ విద్యను అందించే ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

**గురువుల సేవకు వందనం**

విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, భవిష్యత్ తరాలను తీర్చిదిద్దుతున్న ప్రతి ఉపాధ్యాయుడికి కొర్ర సుమలత హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.“ఒక ఉపాధ్యాయుడు వేసే ప్రతి అడుగు... ఒక విద్యార్థి భవిష్యత్తుకు బాట వేస్తుంది. ఒక మంచి గురువు వెలిగించిన జ్ఞానదీపం ఎన్నో తరాలకు వెలుగునిస్తుంది” అని ఆమె అన్నారు.

# జనసేన అధ్యక్షురాలిగా కొండా సురేఖ ??

**కాంగ్రెస్‌లో తాజా పరిణామాల నేపథ్యంలో కొత్త రాజకీయ సమీకరణాలపై జోరుగా చర్చ**

**తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం**

**సోషల్ మీడియాలో కొండ సురేఖ పై పోస్టులు వైరల్**

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 05**



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకోబోతోందా? కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకున్న తాజా పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి కొండా సురేఖ తదుపరి రాజకీయ అడుగుపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో ఆమె జనసేన పార్టీలో చేరనున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

**జనసేన వైపు కొండా సురేఖ చూపు?**

కాంగ్రెస్ పార్టీలో తనకు ఎదురైన పరిణామాలపై కొండా సురేఖ బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో, ఆమె భవిష్యత్ రాజకీయ ప్రయాణంపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే జనసేనలోకి కొండా సురేఖను ఆహ్వానించి, తెలంగాణ పార్టీ బాధ్యతలను అప్పగించే అంశంపై చర్చ జరుగుతోందనే ప్రచారం ఊపందుకుంది.

**తెలంగాణ అధ్యక్షురాలి బాధ్యతలు అప్పగించే యోచన?**

జనసేన తెలంగాణలో పార్టీని మరింత విస్తరించే ప్రయత్నాల్లో ఉన్న నేపథ్యంలో, రాజకీయంగా సీనియర్ అనుభవం ఉన్న కొండా సురేఖకు కీలక బాధ్యతలు అప్పగిస్తే పార్టీకి మరింత బలం చేకూరుతుందనే చర్చ జరుగుతోంది.

కొండా సురేఖను జనసేన తెలంగాణ అధ్యక్షురాలిగా నియమించే ప్రతిపాదన తెరపైకి వచ్చిందనే ప్రచారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే దీనిపై జనసేన పార్టీ నుంచి గానీ, కొండా సురేఖ నుంచి గానీ అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

**వరంగల్ కేంద్రంగా కొత్త సమీకరణాలు?**

కొండా కుటుంబానికి వరంగల్ జిల్లాలో సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉంది. కొండా సురేఖకు ఉన్న రాజకీయ అనుభవం, ప్రజల్లో పరిచయం, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న రాజకీయ సంబంధాలు జనసేనకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.ఒకవేళ కొండా సురేఖ జనసేనలో చేరి తెలంగాణ అధ్యక్షురాలి బాధ్యతలు చేపడితే వరంగల్‌తో పాటు తెలంగాణ రాజకీయాల్లోనూ కొత్త రాజకీయ సమీకరణాలకు అవకాశం ఉంటుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

**కాంగ్రెస్‌కు రాజకీయ షాక్ తప్పదా?**

కొండా సురేఖ జనసేనలో చేరితే అది కాంగ్రెస్‌కు రాజకీయంగా ఎదురుదెబ్బగా మారే అవకాశం ఉందనే చర్చ కూడా సాగుతోంది. ఇప్పటికే తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య పోటీ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, కొండా సురేఖకు జనసేన కీలక బాధ్యతలు అప్పగిస్తే రాజకీయ లెక్కలు మారే అవకాశం ఉందా? అనే ఆసక్తి నెలకొంది.

**అధికారిక ప్రకటన ఎప్పుడు?**

ప్రస్తుతం ఇవన్నీ రాజకీయ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం, ఊహాగానాలుగానే ఉన్నాయి. కొండా సురేఖ జనసేనలో చేరిక, తెలంగాణ అధ్యక్షురాలిగా నియామకంపై జనసేన అధిష్ఠానం లేదా కొండా సురేఖ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కొండా సురేఖ తదుపరి అడుగు ఎటు? కాంగ్రెస్‌లోనే కొనసాగుతారా? జనసేన గూటికి చేరుతారా? ఒకవేళ జనసేనలో చేరితే తెలంగాణ అధ్యక్షురాలి బాధ్యతలు చేపడతారా? అన్న అంశాలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# 1000 రోజులు.. విద్యారంగానికి మిగిలింది నిర్లక్ష్యమే

**హామీలు ఎక్కడ విద్యార్థుల భవిష్యత్తు ఏంటి -- అయేషా ఫాతిమా అమీర్**

**నిజామాబాద్ జిల్లా మన దునియా:**

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో విద్యార్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లిన విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు.బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి అయేషా ఫాతిమా అమీర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యారంగానికి నిధులు కేటాయించాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల గొంతుకగా టీఆర్ఎస్‌వి పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, కౌన్సిలర్లు మోబీన్, అశోక్, అజర్, లక్ష్మి, విద్యార్థులు పాల్గొనారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా అరెస్ట్





**నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.**

**సిపి సాయి చైతన్య.వెల్లడి.**

**నిజామాబాద్ జిల్లామన దునియా ప్రతినిధి:**

నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా అరెస్ట్ నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. , బోధన్: నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సీపీ సాయిచైతన్య నగరంలోని సీపీ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. బోధన్ పట్టణంలోని రాకాసీపేట్‌లో..

పట్టణంబోధన్ రాకాసిపేట్‌లో 'సహారా మీ సేవ కేంద్రం'లో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు.. సీసీఎస్ ఏసీపీ శ్రీశైలం సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. తనిఖీలో మీసేవ ఆపరేటర్ షేక్ వసీమ్ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గత రెండేళ్ల నుంచి మీసేవ యజమాని మహమ్మద్ ముక్రం, ఇతరులతో కలిసి మీసేవ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నట్లుగా గుర్తించారు. సర్టిఫికెట్లు తయారు చేసి వాటిపై స్టాంపులు వేసి.. అసలు సర్టిఫికెట్లుగా తయారు చేసి ఒక్కో సర్టిఫికెట్?కు రూ.5వేల నుంచి రూ.10వేల వరకు వసూలు చేసి పంచుకునేవారు.ఈ బాగోతాన్ని పసిగట్టిన పోలీసులు ప్రధాన సూత్రధారులైన షేక్ వసీం, మహహ్మద్ ముక్రంలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఐదు నకిలీ సర్టిఫికెట్లు, జిరాక్స్ పత్రాలు, రబ్బర్ స్టాంప్, నకిలీ టీసీ, బోనాఫైడ్లు, షాదీ ముబారక్ సర్టిఫికెట్, కలర్?ప్రింటర్? ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని రిమాండ్?కు తరలించారు. ఈ దర్యాప్తులో పాల్గొన్న సీసీఎస్? సీఐ అజయ్, ఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుల్ అనిల్, గంగప్రసాద్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ టౌన్ సీఐ వెంకట నారాయణ, ఎస్సై రాం, కానిస్టేబుల్ గంగారం, శివ కృష్ణను సీపీ సాయి చైతన్య. అభినందించారు.

# ఘనంగ పూర్వ ఆచార్యులను సన్మానించిన శ్రీ సరస్వతి శిశుమందిర్ యాజమాన్యం








**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

సెప్టెంబర్ 5 తేదీన ఉపాధ్యాయ దినోత్సవము సందర్భంగా ఈరోజు శనివారం మోర్తాడ్ మండల కేంద్రంలో ని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వైభవంగా స్వర్గీయ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇంద్రాల బాలరాజు సార్, పూర్వ ఉపాధ్యాయులు అయినటువంటి పొల్కరి ఆనంద్ ఆచార్యులు, రమణయ్య ఆచార్యులు, మరియు గట్టు గంగాధర్ లను శాలువ, పూల మాలలతో శ్రీ సరస్వతి శిశుమందిర్ యాజమాన్యం, ఆచార్జీలు, మాతాజీలు కలిసి సన్మానించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి శిశుమందిర్ లో చదివిన విద్యార్థులు సభ్యత, సంస్కారం, క్రమశిక్షణ, దైవానికి సంబంధించిన వాటి గురించి మరియు విద్య బుద్దులు నేర్పే గొప్ప పాఠశాల శ్రీ సరస్వతి శిశు మందిర్ అని కొనియాడారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు అన్ని రకాల సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మమ్మల్ని గుర్తించి సన్మానించిన యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో బాలుడి కిడ్నాప్ ఉదంతం కలకలం







**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నగరంలోని ప్రభుత్వ ఆస్పటల్, నిజామాబాద్ వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. కొన్నినెలల క్రితం నవజాత మృతదేహం డ్రైనేజీలో లభ్యం కావడం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న మాతాశిశు ఆస్పత్రిలో బాలుడి కిడ్నాప్? ఉదంతం కలకలం రేపుతోంది.నిజామాబాద్ జిల్లాచైల్డ్ కిడ్నాపింగ్ ఆస్పత్రిలో ఆడుకుంటుండగా..స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాల్కొండ మండలంలోని నాగపూర్? గ్రామానికి చెందిన భార్యాభర్తలు తమ ఇద్దరి పిల్లలతో ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న మాతశిశు ఆస్పత్రికి వచ్చారు. తల్లిదండ్రులు ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం వైద్యులతో మాట్లాడుతుండగా.. ఇద్దరు బాలురు ఆస్పత్రి ఆవరణలో ఆడుకుంటున్నారు. అయితే ఇద్దరిలో రెండున్నరేళ్ల చిన్నబాలుడిని ఓ మహిళ తీసుకెళ్లినట్లుగా అనుమానిస్తున్నారు. బాలుడి మిస్? అయ్యాడనే సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు వెంటనే 112కు కాల్? చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు ఈ ఘటనపై విచారణ చేస్తున్నారు.

# అసెంబ్లీకి ముందే కేబినెట్ విస్తరణ?

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 05**



తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో రాష్ట్ర కేబినెట్ లో ఖాళీల సంఖ్య మూడుకు చేరింది ఈ నెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనుం డడంతో ఈలోపే ఆ మూడు మంత్రి పదవులను భర్తీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ హై కమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణ ఆదివారం ఉండే ఛాన్స్ ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం శాసన సభ్యుల సంఖ్య 117 ఇందులో మంత్రి పదవులు15 శాతానికి మించరాదుసీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ విస్తరణలో బీసీ సామాజికవర్గా నికి అవకాశం దక్కడం పక్కఅనే చెప్పాలి ఎందుకంటే బీసీ మంత్రి అయిన కొండా సురేఖను పదవి నుంచి తప్పించినందున... బీసీ సామాజికవర్గం నుంచి ఒకరిని కేబినె ట్‌లోకి తీసుకోవడం ఖాయమే. అని తెలుస్తుంది.ఆశావహులు అనేక మంది ఉన్నారు. బీసీ సామాజికవర్గం నుంచి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముందు వరుసలో ఉన్నారట. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేరు కూడా పరిశీలనలో ఉందట. కేబినెట్ నుంచి తప్పించింది మహిళను కదా... ఆ ప్లేస్‌లో మహిళనే తీసుకోవాలి కదా..? అనే చర్చకు స్పేస్ ఇవ్వకుండా ముగ్గురు మహిళా నేతలకు పదవులు ఇచ్చేశారు. ఇక మిగిలిన రెండు మంత్రి పదవులను ఎలా భర్తీ చేయాలి..? రెడ్డి సామాజిక వర్గానికి ఒక పదవి ఇవ్వడం పక్కా. ఆ కోటాలో నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారట పైగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ఒక్క మంత్రి కూడా లేరు. దీంతో ఆ జిల్లాకు అవకాశం ఇవ్వాలనే ఈక్వేషన్ ఉందట. మరో వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. చాలారోజులుగా పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. రాజగోపాల్ రెడ్డి. ఆయన్ని కేబినేట్‌లోకి తీసుకున్నాక కూడా పంథా మార్చకపోతే పరిస్థితి ఏంటనే చర్చ జరుగుతోందట. రాజగోపాల్ రెడ్డి తన పంథాలోనే కంటిన్యూ అయితే పార్టీకి నష్టం జరిగే అవకాశం లేకపోలే దనే మాటలు వినిపిస్తున్ననాయి. పైగా కోమటిరెడ్డి కుటుంబంలో ఇద్దరికి ఛాన్స్ ఇవ్వడంపై అధిష్టానం కూడా భిన్నరకాలుగా చర్చిస్తుంది.

# నేడు నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన!

**ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు"**

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 03**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నల్గొండ జిల్లా నకిరేకల్ లో ఈరోజు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నిర్వ హించే బహిరంగ సభ ప్రభుత్వ100 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం, అన్ని పూర్తి చేశారు.ఈ సందర్భంగా సభ ప్రాంగణంలో చేపట్టా ల్సిన ఏర్పాట్లు, వేదిక నిర్మాణం, ప్రజలకు కల్పించాల్సిన తాగునీరు, పార్కింగ్, భద్రత, విద్యుత్ సౌకర్యం తదితర అంశాలపై సంబంధిత అధికారులకు, మున్సిపల్, పోలీస్, శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. నకిరేకల్ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండడం తో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహ నాల రాకపోకలను క్రమబద్ధీకరించనున్న ట్లు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు.ప్రజలు తమ వాహనాలతో తిప్పర్తి సర్వీస్ రోడ్డు నుంచి దిగి ఇందిరాగాంధీ సెంటర్ మీదుగా సభ ప్రాంగణానికి చేరుకో వాలని పోలీసులు సూచించారు.

# జామి ప్రసాదరావుకు 'నేషనల్ ఎడ్యుకేషన్ శిరోమణి అవార్డు'

**మన దునియా, సెప్టెంబర్ 05,మంచిర్యాల జిల్లా**




కళ్యాణిఖని స్వదేశ్ సంస్థాన్ ఇండియా అయోధ్య వారి ఆధ్వర్యంలో శనివారం, 5 సెప్టెంబర్ 2026న నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ ఎడ్యుకేషన్ శిరోమణి అవార్డు ను సింగరేణి కాలరీస్ (ఎయిడెడ్) ఉన్నత పాఠశాల, కళ్యాణిఖనిలో సీనియర్ హిందీ పండితులుగా సేవలందిస్తున్న విద్యాసాగర్ జామి ప్రసాదరావు అందుకున్నారు. విద్యారంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల మందమర్రి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు మంచిర్యాల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేసి జామి ప్రసాదరావును అభినందించారు.విద్యారంగంలో ఆయన చేస్తున్న సేవలకు ఈ పురస్కారం మరింత గుర్తింపును తీసుకువచ్చిందని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## బోర్ మోటార్ కేబుల్ వైర్ల దొంగల ముఠా అరెస్ట్

- బోర్ మోటార్ కేబుల్ వైర్లు చోరీ చేస్తున్న ముఠాను భిక్కనూర్ పోలీసులు అరెస్టు చేశారు.
- సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కేసును ఛేదించి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై అనిల్ వెల్లడి.



**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

బోర్ మోటార్ కేబుల్ వైర్ల దొంగల ముఠాను భిక్కనూర్ పోలీసులు అరెస్టు చేశారు. సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కేసును ఛేదించి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. అంతంపల్లి గ్రామానికి చెందిన..అంతంపల్లి గ్రామానికి చెందిన రైతు జీడి భీమయ్య తన పొలంలోని బోర్ మోటార్ స్టార్టర్ బాక్స్?ను సెప్టెంబర్ 3న సాయంత్రం పరిశీలించి గదికి తాళం వేసి వెళ్లగా, మరుసటి రోజు ఉదయం వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి కేబుల్ వైర్లను కట్ చేసి ఎత్తుకెళ్లారు. పరిసర పొలాల్లోనూ ఇదే తరహా దొంగతనాలు జరగడంతో ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాలతో కామారెడ్డి డీఎస్పీ పర్యవేక్షణలో, భిక్కనూర్ సీఐ నరేష్, ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు. నిందితులు రాత్రి వేళల్లో పొలాల్లోకి వెళ్లి కేబుల్ వైర్లు కట్ చేసి, వాటిని పెట్రోల్?తో కాల్చి రాగి తీగలను వేరు చేసి స్క్రాప్ షాపుల్లో అమ్ముతున్నట్లు దర్యాప్తులో తేలింది.ఉగ్రవాయి, బస్వాపూర్, అంతంపల్లి శివారుల్లో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులో బోరెడ్డి నరేందర్ రెడ్డి, మోహన్ అలియాస్? బైరాం మోహన్, బిచగాని అలియాస్? అండాసి శ్రీకాంత్, బంటు రామ్ చరణ్?లను అరెస్టు చేశారు. దొంగిలించిన రాగిని అమ్మి డబ్బు పంచుకుని మళ్లీ దొంగతనానికి వెళ్తుండగా బిక్కనూర్ బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా కనిపించడంతో సీసీఎస్, బిక్కనూర్ కానిస్టేబుళ్లు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రాగి తీగలు, కట్టర్లు, ఇనుప రాడ్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయులైన వేళ..

**మన దునియా, సెప్టెంబర్ 05,మంచిర్యాల జిల్లా**

ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఫిల్టర్ బెడ్ పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులుగా... నిత్యం అనేక రకాల పనుల్లో సందడిగా గడిపే పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఫిల్టర్ బెడ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల వినూత్న ఆలోచనతో ఒకరోజు ఉపాధ్యాయులుగా పనిచేయడం జరిగింది. దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర విలక్షణమైనదని విద్యార్థుల సృజనాత్మకతను నిత్యం వెలిగితేనే దేశం మరిన్ని అద్భుతాలు సాధిస్తాయని ఈ క్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ ఒకే తాటిపై ఉంటే విద్యార్థుల బోధన అభ్యసన ప్రక్రియలు అత్యంత సఫలీకృతం అవుతాయని తల్లిదండ్రులతో సత్సంబంధాలు సజీవ సంబంధాలు పాఠశాల అభివృద్ధిలో నిత్యం తోడ్పడతాయనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలియజేశారు. రెండు రోజులకు ముందుగానే ఆసక్తి గల తల్లిదండ్రుల నుండి అభ్యర్థులను స్వీకరించి తల్లిదండ్రులను ఎంపిక చేయటం జరిగింది. ఇందులో బబ్బెర రాజేందర్, ఎస్. మంజుల, ఎస్. రాజేశ్వరి, జి. లలిత, పి.మల్లీశ్వరి, కే. స్వర్ణలతలు ఉపాధ్యాయులుగా పాల్గొని వారి ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఇలా ఒకరోజు ఉపాధ్యాయులుగా పని చేయడం గర్వంగా ఉందని ఉపాధ్యాయులు నిత్యం ఎదుర్కొనే తరగతిగది సమస్యలు విద్యార్థుల కోసం వారు అహర్నిశలు పడుతున్న కష్టాన్ని గుర్తు చేసుకుంటూ నిత్యం వారిని మహోన్నతంగా గౌరవించాల్సిన బాధ్యత అందరిదని వారు పేర్కొన్నారు. తదనంతరం ఒకరోజు పని చేసిన ఉపాధ్యాయులను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనగామ ఉమాదేవి ఉపాధ్యాయులు భీంపుత్ర శ్రీనివాస్, చింతకింది లలిత, గుడివెనుక రవి, పొన్నాల మంజుల లు పాల్గొన్నారు..



## రెంజల్ మండలంలో తెలంగాణ ప్రభుత్వ 1000రోజుల విజయోత్సవ ర్యాలీ






**నిజామాబాద్ జిల్లా మన దునియా:**

రెంజల్ మండలంలోని సాటాపూర్ చౌరస్తా నుండి రెంజల్ గ్రామం వరకు రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా వెళ్లి బాణసంచాలతో విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది...అనంతరం రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ 1000 రోజులలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ దిగ్విజయంగా పూర్తి చేసింది అని అన్నారు...ఎక్కడలేని విధంగా రాష్ట్రం ప్రతి నిరుపేద లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇళ్లు,తెల్ల రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్ సరఫరా,సన్నబియ్యం ఇలా ఎన్నో పథకాలు దళారుల ప్రమేయం లేకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఒక్క రూపాయి కూడా ఆశించకుండా నిస్వార్థం అందించడం జరుగుతుంది..మాజీ ఎమ్మెల్యే షకీల్ కానీ బిఆర్ఎస్ చర్చకు రావాలి అని సవాలు విసిరారు..మండలంలో 900కు పైగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు వేయి కి పైగా కొత్త రేషన్ కార్డులు ఇలా ఎన్నో పథకాలు ఇస్తున్నాం..గతంలో డబుల్ బెడ్రూం ల నిర్మాణంలో పందికొక్కుల బిఆర్ఎస్ నాయకులు దోచుకున్నారు అలాగే రెంజల్ లో వేసిన పునాదులు వేసిన వాటికి నిర్మాణాలు పూర్తి చేయకుండా ప్రజాధనం వృద్ధ చేశారు అని అన్నారు... ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుజ్జులా సాయిరెడ్డి,యూత్ కాంగ్రెస్ బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు కార్తీక్ యాదవ్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, డీసీసీ సెక్రెటరీ సాయిలు,మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందిరా రెడ్డి,మాజీ డిసిసి జనరల్ సెక్రెటరీ రాములుకిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఏం ఎల్ రాజు, సర్పంచ్లు ధనుంజయ,మాధవ్,భానుచందర్ ఉప సర్పంచ్ అఫ్జల్ ఖాన్,శ్రీకాంత్, కుద్దుస్ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్బోల్ల శ్రీకాంత్, రెంజల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గైని కిరణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కూర్మ శ్రీనివాస్,రవి,సాయిబాబా గౌడ్, అసాని అనిల్,నిరడి గంగాధర్,యోగేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు..

## ఎన్నారై విధానాలపై సమగ్ర నివేదిక సిద్ధం





**త్వరలో సీఎం రేవంత్ రెడ్డికి నివేదిక అందజేయనున్న ఎన్నారై అడ్వైజరీ కమిటీ**

**తెలంగాణ ఎన్నారైల సంక్షేమానికి బోర్డు ఏర్పాటు దిశగా ప్రభుత్వం**

**ప్రజాభవన్ లో కమిటీ ప్రాథమిక సమావేశం**

**పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి**

**నిజామాబాద్ జిల్లా మన దునియా : ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో నిర్వహించిన పర్యటనల్లో అధ్యయనం చేసిన అంశాలపై సమగ్ర నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి త్వరలో అందజేయనుంది. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కమిటీ చైర్మన్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి డా. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, కమిటీ సభ్యులు ఈరావత్రి అనిల్ తదితరులతో కలిసి ఎన్నారై బృందం సభ్యుడిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ప్రాథమిక సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, మనీలా పర్యటనల్లో అధ్యయనం చేసిన ఎన్నారై విధానాలు, విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజల సమస్యలు, గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం, ఎన్నారైలకు ప్రభుత్వం అందించాల్సిన సేవలు, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన విధివిధానాలు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. కమిటీ ఈ ఏడాది మే నెలలో ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించి, అక్కడ అమలవుతున్న ఎన్నారై సంక్షేమ విధానాలు, సంస్థాగత వ్యవస్థలను అధ్యయనం చేసింది. అనంతరం ఆగస్టు నెలలో ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో పర్యటించి, అక్కడి ఎన్నారై పాలసీలు, విధివిధానాలు, విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల కోసం అమలు చేస్తున్న వ్యవస్థలను సమగ్రంగా పరిశీలించింది. ఈ పర్యటనల్లో సేకరించిన సమాచారం, సంబంధిత విధానాలపై అధ్యయనం, నిపుణులు మరియు అధికారులతో జరిగిన చర్చల ఆధారంగా కమిటీ నివేదికను రూపొందిస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి అనుగుణంగా ఎన్నారై సంక్షేమ విధానాలను రూపొందించేందుకు అవసరమైన సూచనలు, సిఫారసులను నివేదికలో పొందుపరచనున్నారు.అటు కేరళ, పంజాబ్ రాష్ట్రాల్లో అమలవుతున్న విధివిధానాలను కూడా బోర్డు ఏర్పాటు లో తీసుకోనున్నారు.కమిటీ నివేదిక ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఎన్నారైల సంక్షేమం కోసం ప్రత్యేక ఎన్నారై సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించనుంది. విదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడిన తెలంగాణ ప్రజలతో పాటు గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలకు మరింత సమర్థవంతమైన పరిష్కారం చూపే విధంగా ఈ వ్యవస్థను రూపొందించే అవకాశం ఉంది.విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ కార్మికులకు న్యాయ, ఆర్థిక, అత్యవసర సహాయం అందించడం, మృతదేహాల తరలింపు, ఉపాధి సంబంధిత సమస్యలు, వలస కార్మికుల రక్షణ, విదేశాల్లో చిక్కుకున్న వారి సమస్యల పరిష్కారం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ తన సిఫారసుల్లో సూచించే అవకాశం ఉంది.కమిటీ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలో అందజేయడంతో పాటు, అవసరమైతే ఎన్నారై సంక్షేమానికి సంబంధించిన అంశాలపై రాష్ట్ర శాసనసభలో కూడా చర్చ జరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు అమలులోకి వస్తే తెలంగాణకు చెందిన ఎన్నారైలు, ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికులకు మరింత ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు నంగి దేవేందర్,సిస్టర్ లిజి జోసెఫ్, స్వదేశ్ పరికిపండ్ల,ప్రొఫెసర్లు విజయ్ కొర్ర, జునుగురూ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజానికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోధనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.

# బ్రిలియంట్ ప్రైవేట్ స్కూల్‌లో ఫీజుల దందా?










**కనీస సౌకర్యాలు లేక రెసిడెన్షియల్ విద్యార్థుల అవస్థలు**

**ఒకచోట పర్మిషన్.. మరోచోట రెసిడెన్షియల్ స్కూల్ నిర్వహణ?**

**పరిమితికి మించి స్కూల్ బస్సుల్లో విద్యార్థుల తరలింపు**

**ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు?**

**విద్యార్థుల భద్రతపై బాధ్యత ఎవరిది?**

**మన దునియా,ములుగు జిల్లా:సెప్టెంబర్ 05**

ములుగు జిల్లాలోని బ్రిలియంట్ ప్రైవేట్ పాఠశాల నిర్వహణపై విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు పలు ఆరోపణలు చేస్తున్నారు. పాఠశాలలో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, మరోవైపు విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు అందుబాటులో లేవని వారు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా రెసిడెన్షియల్ విద్యార్థుల విషయంలో పాఠశాల నిర్వహణపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెసిడెన్స్ పర్మిషన్ ఒకచోట తీసుకుని, రెసిడెన్షియల్ పాఠశాల కార్యకలాపాలు మరోచోట నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో తనిఖీ చేసి వాస్తవాలను వెలుగులోకి తేవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులా?**

పాఠశాల బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం జరిగినా తీవ్ర పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని, జరగరానిది జరిగితే బాధ్యత ఎవరిది? అని వారు ప్రశ్నిస్తున్నారు.

**ఎంఈఓ స్పందన ఎక్కడ?**

ఈ సమస్యలపై వివరణ కోరేందుకు పలుమార్లు ఎంఈఓకు ఫోన్ చేసినప్పటికీ స్పందన లభించలేదని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు చెబుతున్నారు. అధికారుల స్పందన లేకపోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇన్‌చార్జి పాలనపై విమర్శలుజిల్లాలో విద్యాశాఖకు సంబంధించి ఇన్‌చార్జి అధికారుల పర్యవేక్షణ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలలపై తనిఖీలు, నిబంధనల అమలు ఎంతవరకు జరుగుతున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని వారు అంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపిస్తే ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు.ఉన్నతాధికారులు స్పందించాలి బ్రిలియంట్ ప్రైవేట్ పాఠశాలలో రెసిడెన్షియల్ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల నిర్వహణకు ఉన్న అనుమతులు, రెసిడెన్స్ పర్మిషన్, బస్సుల సామర్థ్యం, విద్యార్థుల సంఖ్య, ఫీజుల వసూళ్లు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# షాపులో లేని యూరియా యాప్‌లోకి ఎలా వస్తుంది: మాజీ మంత్రి హరీష్ రావు

**మన దునియా,దుబ్బాక:సెప్టెంబర్ 05**

దుబ్బాక: షాపులో లేని యూరియా యాప్‌లోకి ఎలా వస్తుందని యాప్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు.శనివారం దుబ్బాక మండలం హబ్షీపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గ రైతుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన మహాధర్నాలో స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గ్రామ సర్పంచ్ బాలెంల శ్రీలత రామచంద్ర రెడ్డి.పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యూరియా కొరత, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, సాగునీరు, విద్యుత్, రైతుబంధు వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.షాపులో లేని యూరియా యాప్‌లోకి ఎలా వస్తుంది?" అని ప్రశ్నించారు. యాప్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, యూరియా కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రైతులు ఆగమవుతున్నారని అన్నారు.

మిల్లర్ల చేతిలో బ్రోకర్‌గా సీఎం రేవంత్‌రెడ్డి

మిర్యాలగా చేతిలో సీఎం రేవంత్ రెడ్డి బ్రోకర్ గా వ్యవహరిస్తున్నరని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో రైతులను రాబందుల్లా పీక్కుతింటున్న పరిస్థితి ఏర్పడింది" అంటూ హరీశ్‌రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.కేసీఆర్ హయాంలోనే రైతులకు మేలు జరిగిందని తెలంగాణలో రైతుల కోసం పనిచేసిన ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు, కాలువల ద్వారా ఎండాకాలంలోనూ సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు.క రువు కాలంలో కూడా రైతుల పొలాలకు నీళ్లు వచ్చేలా చేసిన ఘనత కేసీఆర్‌దే.

కాలం తెచ్చిన కరువు కాదు. రేవంత్‌రెడ్డి తెచ్చిన కరువు

వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కాలం తెచ్చిన కరువు కాదని ఇది కేవలం సీఎం రేవంత్ రెడ్డి తెచ్చిన కరువని విమర్శించారు. వంద మీటర్ల ఎత్తులో ఉన్న నీటిని వందల మీటర్ల ఎత్తైన ప్రాంతాలకు సైతం సాగునీరు అందించేలా ప్రాజెక్టులను నిర్మించిన ఘనత గత ప్రభుత్వానిదేనని తెలిపారు. మండుటెండల్లోనూ కాలువల్లో నీరు గలగల పారేలా చేసినట్లు చెప్పారు.

కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై విమర్శలు...

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. "వెయ్యి రోజుల పాలనలో వెయ్యి అబద్ధాలు చెప్పిన రేవంత్‌రెడ్డి.. దేవుళ్లపై ఒట్లు పెట్టి ఇచ్చిన హామీలను కూడా నిలబెట్టుకోలేదు" అని విమర్శించారు. రైతుబంధు పథకం, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అందిన ప్రయోజనాలను గుర్తు చేశారు.కేసీఆర్‌ను మళ్లీ తీసుకురావాలి.. రైతుబంధు పథకం కొనసాగాలన్నా, రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందాలన్నా కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.రైతుబంధు కావాలంటే రేవంత్‌రెడ్డిని ఇంటికి పంపాలన్నారు. రైతులకు 24 గంటల కరెంట్ కావాలంటే కేసీఆర్ మళ్లీ రావాలి" అని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ రైతుల తరఫున అసెంబ్లీతో పాటు అన్ని వేదికలపై గట్టిగా పోరాడుతుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.



## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు

**మన దునియా,వాజేడు,సెప్టెంబర్ 5**




భారతదేశంలో తొలి ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా చంద్రుపట్ల స్కూలులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపు కున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ అనుముల సంధ్యారాణి మరియు గ్రామ కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయుల యొక్క సేవలను విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో వారి పాత్ర గుర్తుచేస్తూ సమాజం ఉపాధ్యాయుల యొక్క గౌరవాన్ని పెంపొందించి విధంగా వ్యవస్థలు ఉండాలని ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయుల వల్ల మన చండుపట్ల ప్రభుత్వ పాఠశాల ఎంతో అభివృద్ధి చెంది ఒది విద్యార్థులలో విద్యా ప్రమాణాలు ఎక్కువ మెరుగుపడ్డాయని క్రమ శిక్షణతో కూడిన మార్పు వచ్చి ఒదని పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పనలో కూడా తమ వంతు కృషి చేస్తున్నామని కొని ఆడారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా యొక్క సేవలను గుర్తించి చేసిన ఈ సన్మానాన్ని ఉపాధ్యాయ వృత్తికి అందించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నామని ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే స్తున్నాను ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ అనుముల సంధ్యారాణి పంచాయతీ కార్యదర్శి రవీందర్ విలేజ్ పోస్ట్ మాస్టర్ మల్లిక అంగన్వాడి టీచర్ పద్మ పంచాయతీ కారోబార్ గణపతి రావు మరియు పేరెంట్స్ గ్రామపంచాయతీ సిబ్బంది పాఠశాలల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## తప్పిపోయిన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి చిన్నారి అపహరణ -- కుటుంబ సభ్యులను పరామర్శించిన పోలీస్ కమిషనర్నిజామాబాద్: బాల్కొండ మండలం నాగపూర్ గ్రామానికి చెందిన కోసడి వేదాన్సు (2 సంవత్సరాలు) అనే చిన్నారి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శనివారం నాడు గుర్తుతెలియని మహిళ చేత అపహరణకు గురైన ఘటనపై నిజామాబాద్ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.ఈ ఘటన నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, చిన్నారి కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించి , ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారి తండ్రి నరేష్ తో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆందోళనను తెలుసుకున్నారు. చిన్నారి ఆచూకీ కోసం పోలీస్ శాఖ ఇప్పటికే చేపట్టిన చర్యలను కమిషనర్ సమీక్షించారు. సీసీటీవీ కెమెరాల ఫుటేజీలు , సాంకేతిక ఆధారాలు , ఘటనకు సంబంధించిన ఇతర సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషిస్తూ చిన్నారి ఆచూకీని త్వరితగతిన గుర్తించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

అలాగే గుర్తుతెలియని మహిళను గుర్తించి , ఆమె ఆచూకీని తెలుసుకునేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేయాలని , చిన్నారి సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు.చిన్నారి కుటుంబ సభ్యులకు పోలీస్ కమిషనర్ ధైర్యం చెప్పి, చిన్నారి ఆచూకీ కోసం పోలీస్ శాఖ అన్ని విధాలుగా కృషి చేస్తుందని భరోసా కల్పించారు. ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్‌గా పరిగణిస్తూ దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

రోజుల పాలనలో చేసిన మోసాలపై బీఆర్ఎస్ నిర్వహించిన 'యువభేరి' సభలో పాల్గొన్న కేటీఆర్, కేవలం లక్కీ లాటరీ తగలడం వల్లే రేవంత్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీనే గడగడలాడించిన తెలంగాణ యువశక్తికి రేవంత్ రెడ్డి ఓ లెక్కే కాదన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇవ్వడం మానేసి లూటీఫికేషన్‌లు నడుపుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలంటున్న కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా, లేక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. ప్రజలకు చేసిన 420 రకాల మోసాలకు గానూ రేవంత్ రెడ్డి 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు రాబోతున్నాయని హెచ్చరించారు. మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమ ప్రభుత్వం 2.32 లక్షల ఉద్యోగాలు ఇస్తే, ఈ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చినవి కేవలం 16 వేల ఉద్యోగాలేనని చెప్పారు. ఉద్యోగాల కల్పనపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

## 'జగమే సంగీతం'పై చిరంజీవి ప్రశంసల జల్లు.. అద్భుతంగా ఉందంటూ కితాబు

ప్రైమ్ వీడియోలో విడుదలైన 'జగమే సంగీతం' సిరీస్‌పై మెగాస్టార్ ప్రశంసలు

ఇది ఒక అద్భుతమైన మ్యూజికల్ సిరీస్ అని సోషల్ మీడియాలో రివ్యూ

నిర్మాణ విలువలు, సంగీతం, నటన అన్నీ బాగున్నాయని కితాబు

నిర్మాతగా వ్యవహరించిన కుమార్తె సుస్మిత కొణిదెలను ప్రత్యేకంగా అభినందించిన చిరంజీవి

ప్రకాశ్ రాజ్, శ్రీకాంత్, మధు నటనను కొనియాడిన మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి కొత్త వెబ్ సిరీస్ 'జగమే సంగీతం'పై ప్రశంసల వర్షం కురిపించారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్‌ను వీక్షించిన ఆయన, తన అభిప్రాయాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఇది ఒక అద్భుతంగా తీర్చిదిద్దిన మ్యూజికల్ సిరీస్ అని, తాను ఎంతో ఆస్వాదించానని తెలిపారు. .'జగమే సంగీతం' సిరీస్ గురించి చిరంజీవి తన పోస్ట్‌లో వివరంగా స్పందించారు. "గొప్ప నిర్మాణ విలువలు, అద్భుతమైన సినిమాటోగ్రఫీ, హృదయాన్ని హత్తుకునే సంగీతంతో ఈ సిరీస్‌ను అందంగా రూపొందించారు. దర్శకుడు సూర్యప్రతాప్ పల్నాటి నిజంగానే ఒక అద్భుతమైన సంగీత ప్రపంచాన్ని సృష్టించారు" అని కొనియాడారు. సిరీస్‌లో నటీనటుల పనితీరును కూడా చిరంజీవి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రకాశ్ రాజ్, శ్రీకాంత్, అక్షయ్, సుష్మిత శెట్టి, మధు అద్భుతంగా నటించారని మెచ్చుకున్నారు. ఇలాంటి ఒక క్లాసీ, ఆకట్టుకునే సిరీస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చినందుకు తన కుమార్తె సుస్మిత కొణిదెల, ఆమె నిర్మాణ సంస్థ గోల్డ్‌బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బృందాన్ని చూసి చాలా గర్వపడుతున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిరీస్‌లో పాలుపంచుకున్న నటీనటులు, సాంకేతిక నిపుణులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మెగాస్టార్ స్వయంగా రివ్యూ ఇవ్వడంతో ఈ సిరీస్‌పై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది.




## విద్యా శాఖ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**ప్రభుత్వ ప్రత్యేక చొరవతో మారిన ప్రభుత్వ బడుల రూపురేఖలు,**

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్.**

**విద్యార్థిని - విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించాలి.**

**పిల్లల భవిష్యత్తుకు, సమాజ అభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యం.**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

**కలెక్టరేట్ లో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు.**

**జిల్లా స్థాయిలో (23) మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.**

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా:సెప్టెంబర్ 05**




విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది వేసే ప్రతి ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు ఉత్తములేనని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి..జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ విద్యాశాఖ మరింత బలోపేతం కోసం ప్రభుత్వం అన్ని పాఠశాలలను ఒకే దగ్గరకు తీసుకువచ్చి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విదేశీ విద్య అంశాలపై మేలుకోలు నేర్చుకొని ఇక్కడి పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఎంపిక చేసి విదేశాలలో స్టడీ టూర్లకు పంపడం జరుగుతుందని, సుమారు 20 వేల మంది టీచర్లకు పదోన్నతులు బదిలీలు కల్పించామని తెలిపారు, పిల్లలు మానసిక ఒత్తిడి ద్వారా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, అలా జరగకుండా మండల స్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించి పిల్లల యొక్క మానసిక స్థితిగతులను గమనిస్తూ ఉండాలని వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని తెలిపారు,అన్ని విభాగాల విద్యాసంస్థలలో ప్రభుత్వం నాణ్యమైన పక్క డైట్ మెనూ ప్రవేశపెట్టి అమలుపరుస్తుందని అన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఉపాధ్యాయులు ఉన్నారని ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చదివించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాన్నే కాకుండా సమాజాన్ని, భవిష్యత్ తరాన్ని ఉత్తమ మార్గం వైపు మార్చగలరని, నడిపిస్తారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని సమాజాన్ని నిలబెట్టే బాధ్యత కలిగి ఉంటుందన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమైందన్నారుఉపాధ్యాయుల కృషితోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. తరగతి గదుల్లో పాఠ్యాంశాలే కాకుండా మానవత్వపు విలువలను ఉపాధ్యాయులు నేర్పిస్తున్నారని పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుని ఉన్నత స్థానంలో నిలబెట్టేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటూ ఉండడంతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మారాయని అన్నారు. ల్లాలో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పాఠశాల విద్యాశాఖలో ప్రాథమిక పాఠశాలలు 525, ప్రాథమికోన్నత పాఠశాలలు 118, ఉన్నత పాఠశాలలు 126 ఉన్నాయని... జిల్లాలో మొత్తం 769 పాఠశాలల్లో 40,391 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. విద్యార్థుల నమోదు, హాజరు, అభ్యసన ఫలితాలు, ఎఫ్ఎల్ఎన్, డిజిటల్ విద్య, ఉపాధ్యాయుల సామర్థ్యాభివృద్ధి, సమాజ భాగస్వామ్యం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాథమిక విద్యలో చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు బలంగా ఉన్నప్పుడే విద్యార్థి తర్వాత విజయవంతంగా ముందుకు వెళ్తారన్నారు. పాఠశాలల్లో ఎఫ్ఎల్ఏ నైపుణ్యాలను అభివృద్ధి చేసి నమూనా పాఠశాలలుగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతి ఆధారంగా లక్ష్యాలను నిర్దేశించుకోవడం అవసరమైన విద్యార్థులకు టీచర్ సపోర్ట్ గ్రూప్స్ ద్వారా సహాయము అందించడం జరుగుతుందన్నారు. డిజిటల్ విద్యా విధానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతుందన్నారు. పూర్వ ప్రాథమిక విద్యార్థులకు ఆటపాటల ద్వారా వారి వయసుకు తగిన చదువును అందిస్తున్నామని తెలిపారు. కేజీబీవీ విద్యార్థులకు నీట్, జెఈఈ మెయిన్స్, క్లాట్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో 5వ స్థానంలో నిలిచేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ విద్యా సంవత్సరంలోనూ ఇంకా మెరుగైన స్థానాన్ని సాధించేందుకు కృషి చేస్తామన్నారు. బడి ఈడు పిల్లలను బడిలోకి తీసుకురావడం మాత్రమే కాదని ప్రతి బిడ్డకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ లక్ష్యసాధనలో జిల్లా యంత్రాంగం విద్యాశాఖ అధికారులు ఎంఈఓ లు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమష్టిగా పనిచేసి జిల్లాను విద్యారంగంలో మరింత తీసుకువెళ్లగలమని అన్నారు. పిల్లలకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించాలని, సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అందుకు ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు, ఉదాహరణకు నల్గొండలో జరిగిన సంఘటన అత్యంత దారుణమని, అలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు మంచి మానవత్వం మర్యాద పెద్దలపట్ల గౌరవం ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు, ఉపాధ్యాయులు పిల్లలతో ఆత్మీయంగా ఉండాలని మనం ఎలా ఉంటే వారు అలా ఉంటారని తెలిపారు, ప్రభుత్వ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఇటు యంత్రాంగానికి సమాజానికి పిల్లలకు అత్యుత్తమ సేవలు అందించడం జరుగుతుందని, అది అభినందించనీయ విషయమని అన్నారు, కొత్తగా జిల్లాలో ఇంగ్లీష్ ఎంట్రిచ్మెంట్ ప్రోగ్రాం ప్రారంభించడం జరిగిందని తద్వారా పిల్లల్లో ఇంగ్లీష్ భాష నైపుణ్యం పై పట్టు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం జరుగుతుందని అన్నారు,ఉత్తమ బోధనలను వీడియో రికార్డింగ్ చేయాలని ఇంకా ఏమైనా విద్యా శాఖకు సంబంధించిన పూర్తి సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుంచి ఎల్లవేళలా ఉంటాయని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఒక మెంటర్ గా, రోల్ మెడల్ గా, టీం లీడర్ గా ముందు ఉండాలని తల్లిదండ్రుల కంటే అధిక ప్రాధాన్యత అధిక సమయం ఉపాధ్యాయులతో గడపడం జరుగుతుందని తద్వారా మీ యొక్క ఉన్నత భావాలను పిల్లలకు నేర్పించాలని కలెక్టర్ కోరారు. గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిచిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్ , కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గూగులోత్ జ్యోతి, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, ఇంచార్జీ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, ఏసీజీ శ్రీరాములు, సైన్స్ అధికారి అప్పారావు, స్థానిక కౌన్సిలర్ హైమా, కెజివిబి కోఆర్డినేటర్ గాయత్రీ దేవి, ఎంఈవోలు ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి: పొన్నం ప్రభాకర్ డిమాండ్

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ విషయమై ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com